## పెద్ద మరియు చిన్న ప్రవక్తలు

# ప్రవక్తలు మరియు వారి సందేశాలు

పాత నిబంధనలో, యెషయా నుండి మలాకీ వరకు గల గ్రంథాలను ప్రవచన గ్రంథాలుగా చెప్తారు: అందులో ఐదు గ్రంథాలు “పెద్ద ప్రవచన గ్రంథాలు” (యెషయా, యిర్మీయా, విలాపవాక్యములు, యెహెజ్కేలు, మరియు దానియేలు గ్రంథాలు) మిగిలిన పన్నెండు “చిన్న గ్రంథాలు” (హోషేయ, యోవేలు, ఆమోసు, ఓబద్యా, యోనా, మీకా, నహూము, హబక్కూకు, జెఫన్యా, హగ్గయి, జకర్యా మరియు మలాకీ గ్రంథాలు).

హెబ్రీ బైబిల్లో, (*Nebi'im*) ప్రవక్తల గ్రంథాల్లో మునుపటి ప్రవక్తలు (నాలుగు గ్రంథాలు: యెహోషువా, న్యాయాధిపతులు, సమూయేలు, రాజులు గ్రంథాలు) తరువాత ప్రవక్తలు (నాలుగు గ్రంథాలు: యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు, తక్కిన పన్నెండు [చిన్న ప్రవక్తలు]) గ్రంథాలగా ఉండేవి, ఇంగ్లీషు బైబిల్లో “ప్రవక్తల” గ్రంథాలుగా నున్న రెండు పుస్తకాలు - విలాపవాక్యములు మరియు దానియేలు గ్రంథాలు ఇక్కడ “లేఖనాలు” (*Kethubim*)గా ఎంచబడ్డాయి.

### వారి పని ఏంటి?

పెద్ద మరియు చిన్న ప్రవక్తలను గురించి,వారి పనిని గురించి అర్థం చేసుకోవాలంటే, ఇశ్రాయేలు చరిత్రలో వారిని సూచించుటకు వాడబడిన పదాలను పరిశీలించాలి:[1] “ప్రవక్త” (*nabi'*; 1 సమూయేలు 3:20), “దీర్ఘదర్శి” (*ro'eh*; 1 సమూయేలు 9:9 మరియు *chozeh*; 2 దినవృత్తాంతములు 33:18), “దైవజనుడు” (*ish' elohim*; 1 సమూయేలు 2:27) మరియు “దైవ సేవకుడు” (*'ebed*; చూడండి 2 రాజులు 17:23). యెహెజ్కేలు 3:17లో “కావలివానిగా” (*tsaphah*) చెప్పబడ్డాడు. ఈ పదాలను బట్టి ప్రవక్త యొక్క పని ఏంటంటే, దేవుని నుండి సందేశాన్ని పొంది దాన్ని ప్రజలకు అందజేయడం. దేవుని చేత పిలుపు నందుకుని ఆయనకు ప్రతినిధిగా మాట్లాడేవాడు ప్రవక్త.[2] ఇంకా చెప్పాలంటే, ప్రతి ప్రవక్త దేవుని నోరుగా (చూడండి నిర్గమకాండం 4:16; 7:1) - విభిన్న ప్రజలకు దేవుని సందేశాన్ని అందించేందుకు “సాధనముగా” పనిచేయువాడు.

కాబట్టి, పాత నిబంధన ప్రవక్త అనగానే కేవలం భవిష్యత్ విషయాలను ప్రవచించే వానిగానే అనుకోవడం తప్పు. నిజానికి ఇతడు “ముందుచెప్పువాడు,” లేదా “ప్రకటించువాడు” దేవుని మాటను చెప్పువాడు, అతని దినాల్లో అతడే భోధకుడు. మొదటిగా, ప్రధానమైనదిగా, తన ప్రజలకు అతడు సందేశమిచ్చువాడు అతని సందేశంలో తరుచుగా విధేయత మరియు అవిధేయతల యొక్క ప్రతిఫలం ఉంటుంది. వారి పరిస్థితిని గురించి వివరిస్తూ ప్రవక్త ఒక్కసారి వారి భవిష్యత్తును కూడా చెప్పేవాడు.

ప్రవక్త కొన్ని సార్లు సమీప భవిష్యత్తు విషయాలను ప్రకటించేవాడు. ఉదాహరణకు, మనం ఎరిగియున్న విధంగానే పాతనిబంధనలో మెస్సీయ మరియు రాజ్యము - సంఘం గురించిన విషయాలు.

క్రొత్తనిబంధనలో నెరవేరాయి కనుక ప్రమక్తలైన యెషయా నుండి మలాకీ ప్రవక్తలు ప్రాథమికంగా ఇశ్రాయేలు, యూదాకే తమ ప్రవచనాలు అందించారు. కొంతమంది కొన్ని అన్యదేశాలకు ప్రవచించారు. దేవుని ప్రజలకు వారు సందేశకులుగానే ఉన్నా, దేశమంతట కి కలిపి తమ ప్రవచనం అందించేవారు. అందువలన వారు దేశ రాజకీయ, ఆధ్యాత్మిక విషయాలు, రాజులకు సలహా యివ్వడం, హెచ్చరించడం వంటిపనులు చేసేవారు.

### వారి సందేశం ఏమిటి?

ఎక్కువమంది ప్రవక్తలు "పశ్చాత్తాపపడు లేదా నాశనాన్ని ఎదుర్కో!" అన్న సందేశాన్ని అందించారు దేవుని వైపు తిరిగినట్లయితే వారికి నిరీక్షణ ఉంటుందని వారు ప్రకటించారు.

*వారి సందేశం దేవుని నుండే వచ్చిందని వారు చెప్పేవారు.* (ఉదాహరణకు చూడండి యెషయా 1:10; ఆమోసు 7:14, 15.)

*పాపం వలననే నాశనం రానుందని వారు దేవుని ప్రజలను హెచ్చరించారు.* ప్రత్యేకించి విగ్రహారాధన సామాజిక అన్యాయం అను పాపాలు దీనికి కారణం. (ఉదాహరణకు చూడండి హోషేయ 1:4; 4:1-19; ఆమోసు 7:11; మీకా 1:3-5; 2:1, 2.) రాబోవు నాశనము సాధారణముగా దేవుని ఉగ్రత దినముగా చెప్పబడింది (యెషయా 13:6, 9; యిర్మీయా 46:10; యోవేలు 1:15; జఫన్యా 1:14, 15). దేవుడు దేశమునంతటిని శిక్షిస్తుండగా, ప్రజలు తమ పాపములకు తామే భాధ్యులు (చూడండి యెహెజ్కేలు 18:20).

ఇతర దేశములు నాశనమునకు కారకములు కాగా, దేవుడు తన ప్రజలను శిక్షించుటకు వాటిని సాధనంగా వినియోగిస్తున్నాడు (యిర్మీయా 27:5, 6). దేవుని ప్రజలుగా ఇశ్రాయేలుకున్న ఆధిక్యత వారిని నాశనం నుండి కాపాడలేదు (చూడండి యిర్మీయా 7:4).

*ప్రజలు పశ్చాత్తాపపడి నీతిగా జీవించాలని వారు ప్రజలను కోరారు.* పశ్చాత్తాపం ఎంతో ఆవశ్యకం. (చూడండి యెషయా 1:16-27; యిర్మీయా 26:13; యోవేలు 2:12-14; ఆమోసు 5:4-6; యోనా; జెఫన్యా 2:3.) ఆచారంగా గాకుండా నీతిగా జీవించడం అనేది ఎంతో అవసరం. (చూడండి యెషయా 1:12-17; ఆమోసు 4:1-5; 5:21-24; మీకా 6:6-8; జకర్యా 7:8-10.)

*భవిష్యత్తుకు నిరీక్షణ ఉందని వారు చెప్పారు.* ఉదాహరణకు శేషం ప్రజలు రక్షించబడతారు. (చూడండి ఆమోసు 3:12; మీకా 2:12; 4:6, 7; జెఫన్యా 3:12, 13.) దేవుని ప్రజలు చెరనుండి వచ్చిన తరువాత వారికి ఆశీర్వాదం దొరకుతుంది. (ఉదాహరణకు చూడండి హోషేయ 14:4-7; యోవేలు 3:16, 17; ఆమోసు 9:14, 15; మీకా 7:18-20.)

*వారు మెస్సీయ కాలం గురించి కూడా చెప్పారు* (యెషయాలోనున్నట్లు 2; 7:14 [మత్తయి 1:23]; 53; యిర్మీయా 31:31-40; యోవేలు 2:28-32; ఆమోసు 9:11, 12; మీకా 4:1-7; 5:2 [మత్తయి 2:6]; మలాకీ 4:5, 6 [మత్తయి 11:14]).

*దేవుని ప్రజల కోసం వారు క్రియాత్మక సందేశం అందించారు.* (చూడండి హగ్గయి 1:8; జకర్యా 1:15-17; మలాకీ 3:10.)

*ఇతర దేశములను గురించి కూడా ప్రవచించారు.* (చూడండి యెషయా 13-23; యిర్మీయా 46-51; యెహెజ్కేలు 25-32; ఆమోసు 1; 2; ఓబద్యా; యోనా; నహూము.)

ఇతర దేశములు కూడా దేవున్ని ఆరాధించాయి. (చూడండి యెషయా 2:1–4; 56:3–8; మలాకీ 1:11.)

## వారు ఎప్పుడు జీవించి ప్రవచించారు?

కింద్రనున్న పట్టికలో కాలక్రమానుగుణంగా ప్రవక్తలు మరియు ఎవరిని గురించి వారు ప్రవచించారు అన్న వివరము ఇవ్వబడింది. ఇయ్యబడిన తేదిలు ఇతర వనరులనుండి తీసుకోబడ్డాయి. వీటిని ఖచ్చితంగా తీసుకోరాదు.

## ప్రవచన గ్రంథాలను మనం ఎలా వ్యాఖ్యానించాలి?

ప్రవక్తల సందేశాలను వ్యాఖ్యానించడం కష్టము. ప్రవచన గ్రంథాలను గ్రహించడం కష్టతరం ఎందుకంటే: (1) ప్రవక్తలు చెప్పిన భవిష్యత్ ప్రవచనం మనకూ ఇంకనూ భవిష్యత్‌గానే ఉండనక్కర్లేదన్న విషయాన్ని ప్రజలు గుర్తించక పోవడం. (2) ప్రవక్తలు ముందే చెప్పువారని, అలాగే ప్రకటించువారని గ్రహించకుండా వారిని ఒక ప్రతినిధిగా తప్పుగా వ్యాఖ్యానిస్తారు. (3) ఒక్కొక్క ప్రవక్త యున్న కాలపు చారిత్రాత్మక పరిస్థితులను బట్టి వారిని అర్థం చేసుకోవడం కష్టము. (4) ప్రవచన గ్రంథరూపము అనగా అవి వాక్కులు, పద్యరూపక ప్రవచనం, ఇతర రూపాల్లో ఉండడమును బట్టి వాటిని వ్యాఖ్యానించడం కష్టంగా ఉంటుంది. ప్రవచన గ్రంథాలను సరిగా వ్యాఖ్యానించడం ఎలా? ఈ సూచనలను గమనించండి:[3]

### 1. ప్రవక్తల పాత్రను తెలుసుకోండి

ప్రవక్తల పాత్రను తెలుసుకునేందుకు వీటిని పరిశీలించాలి: (1) అవి దేవుని నుండి చెప్పబడ్డాయి (హెబ్రీయులకు 1:1, 2; 2 పేతురు 1:20, 21). (2) దేవుడు ప్రజలతో చేసిన నిబంధన విషయమై క్రొత్త సందేశాన్ని వారు తీసుకురారు కానీ; వారు ఇదివరకు దేవునితో చేసుకున్న నిబంధన విషయమై దేవుని ప్రజలు సక్యత నిబద్ధత కలిగియుండాలి మరియు ఒకవేళ నిబంధన[4] మీరితే కలిగే దుష్టఫలితాలను గురించి ప్రజలను హెచ్చరించడం వారి విధి. (3) ప్రవక్తలు వారి రోజులు లేదా కాలపు వారికే సందేశాన్నిచ్చారు. అప్పటి ప్రజలకు లేదా గ్రహితలకు *అపాదించబడలేని* ఏ ప్రవచన వ్యాఖ్యానమైనా బహుశా సరైనదైయుండక పోవచ్చు.

### 2. వాక్యాన్ని దాని స్వంత నేపథ్యంలోనే వ్యాఖ్యానించాలి

*నేపథ్యం.* ప్రవక్తలందరూ ఒక చారిత్రాత్మక నేపథ్యంలోనే ప్రవచించారు. ఏదైనా ప్రవచనాన్ని సరిగా గ్రహించాలంటే, ఆ ప్రవచన నేపథ్యాన్ని గ్రహించాలి. ప్రవక్త ఎప్పుడు జీవించాడు, అతని కాలంలోని పరిస్థితులను మనం గ్రహించాలి. తరువాతదిగా నిర్దిష్ట ప్రవచనం ఏ పరిస్థితుల్లో చెప్పబడిందో గ్రహించాలి.

*విషయం.* గ్రంథం యొక్క స్థూల ఉద్దేశం లేదా సందేశమును గ్రహించాలి. తరువాతదిగా గ్రంథ నిర్మాణాన్ని పరిశీలించాలి. తరువాతదిగా, మనం అధ్యయనం చేస్తున్న వాక్య భాగాన్ని పరిశీలించాలి: దీన్ని ఎవరు చెప్పారు? ఎవరికి చెప్పారు? ఏ ఉద్దేశంతో అన్నారు? ఈ వాక్యం గ్రంథ ఉద్దేశముతో ఎలా సంబంధించియుందో గ్రహించాలి.

*ఉద్దేశం.* ప్రతి ప్రవచన గ్రంథాన్ని అధ్యయనం చెప్తున్నప్పుడు ఈ ప్రశ్నలను అడగాలి: "ఈ ప్రవచనం ఎందుకు చెప్పబడింది?"; "ప్రవక్త దీని ద్వారా ఏం సాధించాలనుకుంటున్నాడు?"; "దీన్ని మొదటి పాఠకులు లేదా గ్రహితులు ఎలా అర్థం చేసుకున్నారు?"

*రూపము.* ప్రవచన వాక్యాలు విభిన్న రకాలుగా విభజింపబడ్డాయి, ఉదాహరణకు గోర్డన్. డి.ఫీ మరియు డగ్లస్ స్టువార్ట్‌లు ప్రవచన వాక్యాల ఐదు రకాలుగా విభజించారు: "నేరారోహణ," "అయ్యో," "వాగ్దానం," "సాదృశ్యరూపక ప్రవచనం" (నిర్దిష్ట పని ద్వారా ప్రవచనాన్ని చెప్పడం), మరియు "సందేశకుని సందేశం."[5] వాక్యం *ఏ రూపంలో ఉందో గ్రహించడం* ద్వారా దాన్ని సులువుగా అర్థం చేసుకోవచ్చు. ఎక్కువ ప్రవచన గ్రంథాలు హెబ్రీ పద్య రూపంలో ఉన్నాయి. ఈ రూపం వాక్య వ్యాఖ్యానమును క్లిష్టతరం చేస్తుంది.

*పదకూర్పు.* పదాల కూర్పును గమనించాలి. ప్రవచన గ్రంథాల్లో ఎన్నో అలంకారాలు కనబడతాయి. అలంకార రూపంలో వ్రాయబడిన ప్రవచనాన్ని అక్షరార్థంగా వ్యాఖ్యానించకూడదు.

### 3. నెరవేర్పు ప్రశ్నను గురించి ఆలోచించండి

ప్రవచన గ్రంథాలోని ప్రతి స్థలంలోనూ నెరవేర్పు విషయం సంబంధించియుండదు, ప్రవక్తలు తమ కాలమందున్న ప్రజలకు దేవుని సందేశాన్ని అందిచారు కాబట్టి కొన్ని సార్లు వారి మాటలు అప్పటి పరిస్థితులకు మాత్రమే సంబంధించి యుంటాయి, అయితే ప్రవచన గ్రంథాల్లోని అనేక విషయాలు భవిష్యత్తును సంబంధించినవై యుంటాయి, వీటిని ఎలా వ్యాఖ్యానించాలి? మనం వేటిని మనసులో ఉంచుకోవాలి?

1. *భవిష్యత్తును గురించిన ప్రవచనం అనేది ఉంది,* దేవుని ప్రవక్తలు భవిష్యత్ విషయాలను, సంఘటనలు, పేర్లను ఎరిగియుంటారన్న విషయాన్ని తృణీకరించే స్వతంత్ర వేద పండితుల భావనకు ఇది విరుద్ధమైనది.

2. *ప్రవక్తలు రాబోవు మెస్సీయ మరియు ఆయన రాజ్యం గురించి ప్రవచించారు* (చూడండి అపొస్తలుల కార్యాములు 3:24-26; రోమియులకు 1:1-4) క్రొత్త నిబంధన ప్రకారం, ఒక్కసారి ప్రవక్తలు తామేం చెప్తున్నారో తెలియకుండానే చెప్పారు (1 పేతురు 1:10-12). ఒక ప్రవచనం క్రీస్తును లేదా సంఘాన్ని గురించినది అని చెప్పేందుకు ఉన్న ఏకైక మార్గం అదలా చెప్తుందని క్రొత్త నిబంధన చెప్పడమే!

3. *ప్రవచనం నియమానుసారమైనది.* అనగా ఆశీర్వాదం నొందాలంటే లోబడియుండాలని, పశ్చాత్తాపం నొందకుంటే నాశనం కలుగుతుందన్న నియమాలను ప్రవక్తలు భోధించారు. ప్రజలు లోబడకపోతే, ఆశీర్వాదంరాదు; వారు పశ్చాత్తాపం నొందితే నాశనం రాదు. మంచి ఉదాహరణ యోనాలో కనబడుతుంది, అతడు పశ్చాత్తాపం గురించి ప్రస్తాపించకుండా నినెవే నాశనమవుతుందని ప్రవచించాడు, అయితే నినెవే ప్రజలు పశ్చాత్తాపం పడగా దేవుడు వారిని ఉపేక్షించాడు. యోనా దీని విషయమై సంతోషంగా లేకున్నా అది అతడికి ఆశ్చర్యం కలిగించలేదు! యోనా నియమ నిబంధనలను ప్రకటించకున్నా, నాశనం అనేది నియమానుసారమైనదే.

4. *కొన్నిసార్లు ప్రవచనాలకు "సమీప" మరియు "దూర" నెరవేర్పు ఉంటుంది.* "కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలు అను పేరుపెట్టును" (యెషయా 7:14)

అని యెషయా ప్రవచించాడు. ఇది ఆహాజు యొక్క కాలంలో నెరవేరిన ప్రవచనం (యెషయా 7 యొక్క నేపథ్యం చూడండి); ఇది సమీప నెరవేర్పు. అయితే దేవునిచే ప్రేరేపించబడిన మత్తయి, ఈ వాక్యం యేసు జననంలో నెరవేరిందని వ్రాస్తున్నాడు (మత్తయి 1:21-23). ఇది సుదూర నెరవేర్పు. మెస్సీయ ప్రవచనం విషయంలో ఒక ప్రవచనం క్రొత్త నిబంధనలో నెరవేరిందని చెప్పేందుకు క్రొత్తనిబంధన గ్రంథకర్త దాని నెరవేర్పును ప్రస్తావించడం ద్వారానే మనం గ్రహించగలము.

5. *క్రీస్తును గురించిన పాత నిబంధన ప్రవచనాలు అన్నీ కాకున్నా, చాలా వరకు ఆయన మొదటి రాకడ మరియు ఆయన రాజ్యమైన సంఘ స్థాపనలో నెరవేరాయని క్రొత్తనిబంధన బోధిస్తుంది.* ఈ ప్రవచనాల్లో కొన్ని క్రీ.శ. మొదటి శతాబ్దపు చివర్లో నెరవేరాయి. క్రొత్త నిబంధన బోధనను బట్టి ధర్మశాస్త్రం ఇకను చెల్లుబాటులో లేదు. కాబట్టి ధర్మశాస్త్రం మరియు ప్రవక్తల - ప్రవచనాలు అన్నియూ నెరవేరాయి.

---

సూచనలు

[1]చారిత్రక గ్రంథాలలో చెప్పబడ్డ ప్రవక్తలు (ప్రవచన గ్రంథాలు వ్రాసినవారుగాకుండా) మోషే (ద్వితీయోపదేశకాండము 34:10), సమూయేలు (1 సమూయేలు 3:20), నాతాను (1 రాజులు 1:8, 10, 22, 23), మీకాయా (1 రాజులు 22:8-28), షెమయా (2 దినవృత్తాంతములు 12:5, 15), ఏలీయా (1 రాజులు 18:22, 36), మరియు ఎలీషా (2 రాజులు 6:12; 9:1). పవక్తిలు కూడా ఉన్నారు - ప్రత్యేకంగా మిర్యాము (నిర్గమకాండం 15:20), దెబోరా (న్యాయాధిపతులు 4:4), మరియు హుల్దా (2 రాజులు 22:14; 2 దినవృతాంతములు 34:22). [2]ప్రవక్తల పిలుపు విషయమై, చూడండి యెషయా 6; యిర్మీయా 1:4-19; మరియు యెహెజ్కేలు 1-3. నిర్గమకాండము 3; 4లోని మోషే పిలుపు, 1 సమూయేలు 3లోని సమూయేలు పిలుపు, ఆమోసు 7:10-17లోని ఆమోసు పిలుపులను చూడండి. [3]ఈ సూచనలు గ్రంథకర్త యొక్క పరిశీలన మరియు ఈ క్రింది వాటినుండి తీసుకోబడినవి: John T. Willis, *My Servants the Prophets*, vol. 1, The Way of Life Series (Abilene, Tex.: Biblical Research Press, 1971), 23-24; Jack P. Lewis, *The Minor Prophets* (Grand Rapids, Mich.: Baker Book House, 1966), 8-9; Samuel Schultz, "Interpreting the Prophets," in *The Literature and Meaning of Scripture*, ed. Morris Inch and C. Hassell Bullock (Grand Rapids, Mich.: Baker, 1981), 105-10. [4]Gordon D. Fee మరియు Douglas Stuart లు ప్రవక్తలను *"నిబంధనా సంబంధ మధ్యవర్తులుగా"* వర్ణించారు వీరు ప్రకటించిన సందేశం *"వారిది గాకుండా దేవునిది,"* వీరు మూల గ్రంథమైన మోషే ధర్మశాస్త్రంలోని హెచ్చరికలు, వాగ్దానాలను రాబోవు తరాలకూ బోధించాలి. (Gordon D. Fee and Douglas Stuart, *How to Read the Bible for All Its Worth* [Grand Rapids, Mich.: Zondervan, 2003], 184-86.) [5]Ibid., 194-97.

# రచించిన ప్రవక్తలు


| | | | |
|---|---|---|---|
| **ఏనిమిదవ శతాబ్దపు ప్రవక్తలు** | యోవేలు | 800 (?)[1] | అనిశ్చితం |
| | యోనా | c. 780 | నీనెవే |
| | ఆమోసు | 760 | ఇశ్రాయేలు |
| | హోషేయ | 760–720 | ఇశ్రాయేలు |
| | యెషయా | 740–680 | యూదా |
| | మీకా | 735–700 | యూదా |
| **ఏడవ శతాబ్దపు ప్రవక్తలు** | జెఫన్యా | 630–622 | యూదా |
| | యిర్మీయా | 627–585 | యూదా |
| | నహూము | 625–612 | నీనెవే |
| | హబక్కూకు | 608 | యూదా |
| **చెర ప్రవక్తలు** | దానియేలు | 605–530 | చెరలోనున్న వారికి |
| | యెహెజ్కేలు | 593–570 | చెరలోనున్న వారికి |
| | ఓబద్యా | 586 (?)[2] | ఎదోము |
| **చెర తరువాత ప్రవక్తలు** | హగ్గయి | 520 | చెరనుండి వచ్చిన వారికి |
| | జెకర్యా | 520–518 | |
| | మలాకీ | c. 435 | యూదులు (ఇశాయేలులో) |

[1]తేదీలన్నీ క్రీ.పూ. చెందినవి.

[2]యోవేలు మరియు ఓబద్యాల కాలమునకు సంబంధించి పండితుల్లో భిన్నాభిప్రాయాలున్నాయి.

# చిన్న ప్రవక్తలు:[1]

## చారిత్రక కాలం మరియు ప్రధాన తేదీలు[2]




❶ 722 – ఇశ్రాయేలును అష్షూరు చెరగొన్న కాలం; ❷ 612 – నెవేను బబులోను, మాదియ, ప్కెధియనులు చెరగోన్న కాలం; ❸ 605 – కర్కెమిషు యుద్ధం, బబులోను పెద్దన్నగా అవతరించింది; ❹ 586 – యూదాను బబులోను చెర; ❺ 539 – బబులోనును మాదీయ పారసీకులు చెరగొన్న కాలం; ❻ 536 – పారసీకుల ఆజ్ఞచేత చెరలోని యూదులు జెరుబ్బాబెలు నాయకత్వంలో తిరిగి వచ్చుట; ❼ 516 – రెండో మందిర నిర్మాణం పూర్తగుట; ❽ 457 మరియు 445 – ఎజ్రానాయకత్వంలో యూదులు తిరిగి వచ్చుట మరియు నెహమ్యా న్యాయకత్వంలో యెరూషలేము గోడల నిర్మాణం.

[1]యోవేలు ఓబద్యాలు ఎపుడు ప్రవచించారోనిర్దిష్టంగా తెలియదు. [2]Jack P. Lewis, *The Minor Prophets* (Grand Rapids, Mich.: Baker Book House, 1966), 12-13.

# ఉత్తర రాజ్య పతనానికి గల కారణములు

దేవుడు యెరూషలేము నగరాన్ని తన పరిశుద్ధ స్థలముగా ఎంచుకున్నాడు, అక్కడే సొలొమోను రాజు దేవుని మందిరాన్ని నిర్మించాడు, అక్కడ దేవుడు తన ప్రత్యక్షతను ఉంచాడు. “దేవుని నిబంధనా మందసము” అక్కడే ఉంది (2 దినవృత్తాంతములు 5:7; చూడండి 3:1ఎ; 6:6, 10; 7:16).

సొలొమోను మరణం తరువాత ప్రజలలో భేదాభిప్రాయాలు రాగా దేశం రెండుగా విడిపోయింది. పది గోత్రాలు రెహబామును కాదని యరొబామును రాజుగా ఎంచుకున్నాయి. ఉత్తరాన యరొబాము దాను, బేతేలు అను రెండు వేరే స్థలాలను ఆరాధన స్థలాలుగా ఎంచాడు, అలాగే యాజకుల అర్హతలను మార్చివేసి పండుగలనూ తారుమారు చేశాడు (1 రాజులు 12:30–33; 13:33, 34). 2 రాజులు 17:21బి–23ఎలో క్లుప్తంగా ఇయ్యబడింది: “యరొబాము ఇశ్రాయేలు వారు యెహోవాను అనుసరింపకుండ ఆయనమీద వారిని తిరుగబడచేసి, వారు ఘోరపాపము చేయుటకు కారకుడాయెను. ఇశ్రాయేలు వారు యరోబాముచేసిన పాపములలో దేనిని విడువక వాటిని ననుసరించుచు వచ్చిరి గనుక తన సేవకులైన ప్రవక్తల ద్వారా యెహోవా సెలవిచ్చిన మాట చొప్పున ఆయన ఇశ్రాయేలు వారిని తన సముఖములోనుండి వెళ్ళగొట్టెను” ఉత్తరాన ఉన్న నమ్మకస్థులైన యాజకులు దక్షిణ రాజ్యానికి వెళ్ళిపోయారు. యరొబాము చేసిన మార్పులన్నియు దేవుని సమ్మతిలేకుండా చేసినవే! అతడి తరువాత రాజులందరూ అతడ్నే అనుసరించి విస్తారదోషములు చేసి దేవుని ఉగ్రతకు లోనయ్యారు.[1]

---

సూచన

[1] 1రాజులు 15:26, 30, 34; 16:19, 26, 31; 22:52; 2 రాజులు 3:3; 10:29, 31; 13:2, 6, 11; 14:24; 15:9, 18, 24, 28.

## హోషేయ 1-14 లోనున్న ప్రకారం
## (చూడండి 2 రాజులు 17:7-17)

| | |
|---|---|
| 1:9 | దేవునితో సన్నిహిత సంబంధాన్ని వ్యతిరేకించడం |
| 2:5 | విగ్రహారాధన |
| 3:1 | విగ్రహారాధన |
| 4:6 | దేవునితో సన్నిహిత సంబంధాన్ని వ్యతిరేకించడం |
| 4:12, 13 | విగ్రహారాధన |
| 5:5 | గర్వం |
| 5:10 | అవినీతి రాజకీయ నాయకులు |
| 5:13 | అన్య దేశాలతో సంధి యత్నాలు |
| 6:9 | అవినీతి మత నాయకులు |
| 7:8 | లోకానుసారం |
| 7:10 | గర్వం |
| 7:11 | అన్య దేశాలతో సంధి యత్నాలు |
| 8:4-6 | విగ్రహారాధన |
| 8:9, 10 | అన్య దేశాలతో సంధి యత్నాలు |
| 8:14 | సృష్టికర్తను మర్చిపోవడం |
| 9:9 | అవినీతి |
| 10:1 | విగ్రహారాధన |
| 10:5 | విగ్రహారాధన |
| 10:8 | విగ్రహరాధన |
| 11:2 | విగ్రహారాధన |
| 12:1 | అబద్ధాలు మరియు హింస; అన్య దేశాలతో సంధి యత్నాలు |
| 12:8 | స్వ-నీతి |
| 13:2 | విగ్రహాలను చేసుకోవడం ("దూడను ముద్దాడడం") |
| 14:3 | విగ్రహారాధన మరియు పశ్చాత్తాపలేమి |
| 14:4 | విగ్రహారాధన మరియు పశ్చాత్తాపలేమి |
| 14:8 | విగ్రహారాధన మరియు పశ్చాత్తాపలేమి |

## హోషేయ గ్రంథములో ఉదహరింపబడిన చారిత్రక విషయాలు


చారిత్రక గ్రంథాల్లో వివరించబడిన సంఘటనలు ఎన్నో పాతనిబంధనలోని హోషేయ గ్రంథంలో ఉదహరించబడ్డాయి. మనం చదువుతున్న బైబిలునే (హెబ్రీ బైబిలు, పాత నిబంధన) ప్రవక్త హోషేయ (ఇతర ప్రవక్తలూ) చదివాడన్న విషయాన్ని మనం గుర్తుంచుకోవాలి. అందులోని చరిత్ర అతనికి బాగా తెలుసు. మనకు తెలిసిన చరిత్రనే అతడు నమ్మాడు. ఈ గ్రంథంలో ఉదహరించబడిన సంఘటనలు ఈ క్రింద చూడండి:

| | | |
|---|---|---|
| 2:15 | “ఆకోరు లోయను నిరీక్షణ ద్వారముగా చేసెదను.” | యెహోషువా 7:24–26 |
| 2:15 | “బాల్యమున ఐగుప్తు దేశములోనుండి అది వచ్చును.” | నిర్గమకాండము |
| 4:15 | “బేతావెనుకు (బేతేలునకు) పోవద్దు.” | 1 రాజులు 12:28, 29 |
| 6:7 | “ఆదాము నిబంధన మీరినట్లు వారు నా నిబంధనను మీరియున్నారు.” | ఆదికాండము 3 |
| 8:13; 9:3 | “వారు [ఎఫ్రాయిము] మరల ఐగుప్తునకు వెళ్ళవలసి వచ్చెను.” | నిర్గమకాండము |
| 9:9; 10:9 | “గిబియాలో చెడు కార్యములు జరిగిన నాడు జనులు దుర్మార్గులైనట్లు వారు బహు దుర్మార్గులైరి.” | న్యాయాధిపతులు 19 |
| 10:5 | “బేతావెనులో నున్న దూడ విషయమై షోమ్రోను నివాసులు భయపడుదురు.” | 1 రాజులు 12:28, 29 |
| 11:1 | “నా కుమారుని ఐగుప్తు దేశములోనుండి పిలిచితిని.” | నిర్గమకాండము |
| 12:3 | “తల్లి గర్భమందు యాకోబు తన సహోదరుని మడిమెను పట్టుకొనెను.” | ఆదికాండము 25:26 |
| 12:3,4 | “మగసిరి గలవాడై అతడు (యాకోబు) దేవునితో పోరాడెను.” | ఆదికాండము 32:24–28 |
| 12:4 | “బేతేలులో ఆయన అతనికి (యాకోబుకు) ప్రత్యక్షమాయెను.” | ఆదికాండము 28:12–19 |
| 12:9; 13:4 | “ఐగుప్తు దేశములో నుండి మీరు వచ్చినది మొదలుకొని నేనే మీకు దేవుడను.” | నిర్గమకాండము |
| 12:12 | “యాకోబు తప్పించుకొని సిరియా దేశములోకి పోయెను. భార్య కావలెనని ఇశ్రాయేలు కొలువు చేసెను.” | ఆదికాండము 28:5; 29:20 |
| 12:13 | “ఒక ప్రవక్త ద్వారా యెహోవా ఇశ్రాయేలీయులను ఐగుప్తు దేశములో నుండి రప్పించెను.” | నిర్గమకాండము |
| 13:5 | “అరణ్యములో నిన్ను స్నేహించిన వాడను నేనే.” | నిర్గమకాండము, సంఖ్యాకాండము |
| 13:10 | “నీ రాజు ఏమాయెను? రాజును, అధిపతులును మనవి చేసికొంటివి గదా! నీ అధిపతులు ఏమైరి? కాగా కోపము తెచ్చుకొని నీకు రాజును నియమించితిని.” | 1 సమూయేలు 8:5 |

## హోషేయ గ్రంథమును జ్ఞాపకముంచుకొనుట

- క్రీ.పూ. 8వ శతాబ్దము

- సమృద్ధి కాలం అయినా పేదరీకం
- నిర్మాణ, వ్యాపారాలను యరోబాము II అభివృద్ధి చేయడం
- విగ్రహారాధన మరియు పాపం
- ఆత్మీయ క్షీణతకు పరుగెత్తడం





- గోమెరుతో వివాహము 1–3 ఆధ్యాయాలు
- జ్ఞానం లేకపోవటం - 4:6; 6:6
- యేసు ఉల్లేఖించిన వాక్యం - 11:1
- నిరీక్షణ అధ్యాయం 14


**దేవుని ప్రేమ**

- దేవుని దైవిక స్వభావం (2:15–20; 6:4; 11:8; 14:4–8)

# హోషేయ కాలమునాటి ప్రపంచం

హోషేయ ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలులో క్రీ.పూ. 760 నుండి 720 మధ్యలో ప్రవచించాడు, దావీదు, సొలొమోను రాజుల కాలం కంటే క్రీ.పూ. 793 నుండి 740 మధ్య కాలంలో ఇశ్రాయేలు, యూదాలు ఎంతో సమృద్ధిని చవిచూశాయి అయితే అష్షూరు శక్తిగలదిగా ఎదిగి క్రీ.పూ. 722లో ఉత్తర రాజ్యాన్ని చెరగొన్నది. ప్రవక్తలు ఈ చెరను పాఠంగా చూపించి యూదా ప్రజలు పశ్చాత్తాపం పొందాలని వేడుకున్నారు.





లెబో–హామత్
ఆరామ
(సిరియా)
సిదోను
దమస్కు
తూరు
దాను
మధ్యధరా సముద్రము
మౌంట్. తాబోర్
యెజ్రెయేలు లోయ
సమరయ
బేతేలు
గిల్గాలు
షెకెము
బేతావెను
రామా
గిబియా
బాల్–పిర్?
యెరూషలేము
యూదా

# హోషేయ మరియు క్రొత్త నిబంధన

ఈ ప్రవచన గ్రంథం యొక్క ప్రాముఖ్యత, అందులోని వాక్యాలు క్రొత్త నిబంధన గ్రంథకర్తల చేత ఎత్తి వ్రాయబడడంలోనే ఉంది. (1) "నా జనులు కారు" అన్న మాట (1:10) రోమీయులకు 9:25, 26లో వ్రాయబడింది. ఇక్కడ అన్యుల రక్షణను గురించి పౌలు వ్రాస్తున్నాడు (రోమీయులుకు 9:25, 26). పేతురు కూడా హోషేయ మాట లనే వ్రాస్తున్నాడు, "ఒకప్పుడు ప్రజలగా ఉండక, ఇప్పుడు దేవుని ప్రజలైతిరి; ఒకప్పుడు కనికరింపబడక ఇప్పుడు కనికరింపబడిరి" (1 పేతురు 2:10; చూడండి హోషేయ 2:1, 23). (2) "నేను బలిని కాక కనికరమునే కోరుచున్నాను" అన్న మాట (6:6) మత్తయి 9:13లో వ్రాయబడింది. (3) "ఐగుప్తు నుండి నేను నా కుమారుని పిలిచితిని" (11:1; చూడండి నిర్గమకాండము 4:22) అన్న మాట యేసు శిశువుగా నున్నప్పుడు ఐగుప్తునుండి రావడమునకు అన్వయించబడింది (మత్తయి 2:15).

(4) క్రొత్త నిబంధన విషయాలను వివరించేందుకు క్రొత్త నిబంధన గ్రంథకర్తలు హోషేయ మాటలను వాడుకున్నారు. (అ) అంత్య దినములలో మా మీద పడుడని ప్రజలు కొండలతో అంటారు (10:8; లూకా 23:30; ప్రకటన 6:16). (ఆ) "మరణమా, నీ ముల్లెక్కడ?" (13:14) అన్న వాక్యాన్ని పౌలు 1 కొరింథీయులకు 15:55లో వ్రాశాడు. (ఇ) మూడవ దినమున పునరుత్థానం అన్న విషయాన్ని (చూడండి 1 కొరింథీయులకు 15:4) హోషేయ 6:1, 2 యొక్క వ్యాఖ్యానముగా కొంతమంది భావిస్తారు.[1]

సూచన

[1]Jack P. Lewis, *The Minor Prophets* (Grand Rapids, Mich.: Baker Book House, 1966), 30 నుండి ఇది తీసుకోబడింది.